నేడు బంద్ పాటించాలి

వాంకిడి,జనవరి 21: సోమవారం అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శోభాయాత్ర చేపడుతున్నట్లు ఆదివారం ట్రస్ట్ సభ్యులు సుచిత్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో అన్ని వర్తక, వ్యాపార, సంఘాలు, వీధి వ్యాపారులు సోమవారం స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి సహకరించాలని కోరారు.

ప్రజలందరూ భాగస్వాములు కావాలి

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, జనవరి 21: కాగజ్‌నగర్ పట్టణంలోని బాలభారతి హనుమాన్ అలయంలో ఆదివారం భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. భజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ శివ మాట్లాడుతూ.. 500 యేండ్ల కల నెరవేరిన శుభవేళ సోమవారం పట్టణంలోని ప్రతి ఇంటి పైన కాషాయ జెండా ఎగరవేయలన్నారు. ప్రజలందరూ ఆలయ దర్శనం చేసుకోవాలని, 11 గంటల నుంచి బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని టీవీలో వీక్షించాలని, అలాగే సాయంత్రం ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలను వెలిగించాలని తెలిపారు. శ్రీరామ చంద్ర తీర్థ ట్రస్టు సభ్యులు, భజరంగ్ దళ్ సభ్యులు పాల్గొనారు.

తాండూర్‌లో భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర

తాండూర్, జనవరి 21 : తాండూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆదివారం భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని సర్పంచ్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, తీసుకొచ్చిన ప్రజామోద పథకాలు మొబైల్ ఎల్ ఈడీ స్క్రీన్ ద్వారా ప్రచారం చేశారు. యూనియన్ బ్యాంక్ అధికారులు ఖాతాదారులకు అందిస్తున్న వివిధ బ్యాంక్ స్కీములు, సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూదరి నవీన్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, కార్యదర్శి తపాస్‌కుమార్, వార్డు సభ్యులు, యూనియన్ బ్యాంక్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, స్థానిక నాయకులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్; డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
GST 5% వర్తించును
హెల్ప్‌లైన్: 91827 77676, ఆఫీస్: 91827 77679
ఇతర: 91827 77671, 91827 77677

పెరటిసాగు భలేబాగు

- పశువుల ఎరువుతో కూరగాయల సాగు

దహెగాం : లగ్గాంలో మోరె వినయ్ సాగు చేస్తున్న పెరటి తోట

దహెగాం, జనవరి 21: గతంలో మన పెద్దలు ఇంటి వద్దనే పెరట్లో ఇంటికి అవసరమున్న కూరగాయలు పండించుకునే వారు. సాగు విషయంలో ఎలాంటి రసాయన ఎరువులు వాడేవారు కాదు. అప్పుడు వాళ్లు స్వచ్ఛమైన సహజ సిద్ధమైన కూరగాయలను తినేవారు. అందుకే వ్యాధుల బారిన పడకుండా వృద్ధ వయసులో కూడా ఆరోగ్యంగా ఉండేవాళ్లు. రానురానూ కార్పొరేట్ కల్చర్ పుణ్యామాని పెరటి తోటల సాగును మానేసి కూరగాయలను కొనుక్కునే పరిస్థితి. ఈ నేపథ్యంలో అక్కడక్కడా కొందరు రైతులు ఇంటి వద్ద ఉన్న కొద్దిపాటి స్థలంలోనే సహజ సిద్ధంగా పెరటి తోటలను సాగుచేస్తున్నారు. ఇంటి అవసరాల కోసం వాడిన నీటిని వృథా పోకుండా పెరటి తోటలకు మళ్లించి కూరగాయలు పండిస్తున్నారు. మండలంలోని లగ్గాం, కల్వాడ, దిగడ, అమర్‌గొడ, తదితర గ్రామాల్లో పలువురు రైతులు టమాట, వంకాయ, మిర్చి, చిక్కుడు, అలిసంద, అనుప, ఉల్లి, కోత్మీర, మెంతి, పుదీన, తోటకూర, పాలకూర లాంటివి సాగు చేస్తూ ఇంటికి ఉపయోగించడంతో పాటు ఇతరులకూ పంచుతున్నారు.

పశువుల ఎరువుతోనే పండిస్తా

మా ఇంటి వద్ద రెండు గుంటల్లో కూరగాయలు పండిస్తున్నాను. ఇంటి కోసం వాడుకునే నల్లనీళ్లను తోటకు పట్టుతున్నాను. ఎటువంటి మందులు వాడకుండా పశువుల ఎరువును మాత్రమే వాడుతున్నాను. మంచిగా కూరగాయలు పండుతున్నాయి. ప్రతి రోజూ ఒక రకమై కూరగాయలను అప్పుడే తోటనుంచి తెంపుకొని వండుకుంటాం. మేము తినడంతో పాటు తోటకాడికి అప్పుడపుడు వేరే వాళ్లు కూడా వచ్చి తీసుకెళ్తారు. మేము కూరగాయలు కొనుక్కునే అవసరం లేదు.

- హట్కరి తిరుపతి కల్వాడ

అరగుంటలోనే పండిస్తున్నాం

మా ఇంటి వద్ద అరగుంట స్థలంలో కూరగాయలు పండిస్తున్నాం. దాదాపు ఐదు ఆరు రకాల కూరగాయలను పండిస్తున్నాం. ఎలాంటి రసాయన ఎరువులు, ఫెస్టిసైడ్స్ వాడకుండా పశువుల ఎరువులను వాడుతున్నాం. ప్రతి రోజూ తాజా కూరగాయలను తింటున్నాం. మాతో పాటు మా చుట్టుపక్కల వాళ్లు కూడా తీసుకెళ్తారు. కూరగాయల ఖర్చు తగ్గుతుంది. ప్రతి రోజూ ఉదయం పూట తోట పనులు చూసుకుంటాం.

- మేరె వినయ్ లగ్గాం

పెంచికలపేట్ : ఎల్కపల్లిలో ముస్తాబైన అభయాంజనేయ ఆలయం

బెజ్జూర్‌లోని శివాలయంలో శుద్ధి చేస్తున్న కమిటీ సభ్యులు

ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

బెజ్జూర్, జనవరి 21 : సోమవారం అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించనున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని రంగనాయక ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రాణప్రతిష్ఠకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాన్ని భక్తులు వీక్షించేలా డిజిటల్ టీవీని ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం చికెన్ షాపులను మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి వైకుంఠానికి వినతి పత్రం అందించారు. ఆలయాలను శుద్ధి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగెడిపల్లి మహేశ్, సభ్యులు బెన్కి శ్యాంసుందర్, శ్రీనివాస్, చారి, బోగ శంకరయ్య, పర్శ గణేశ్, సూర్ల ఇస్తారి, శ్రావణ్, గోపాల్ పాల్గొన్నారు.

- రామాలయంలో శ్రమదానం

రెబ్బెన, జనవరి 21: మండలంలోని గోలేటిటౌన్‌షిప్ కార్మికకాలనీలోని కోదండ రామాలయంలో ఆదివారం విద్యా భారతి విద్యాసంస్థలు తాండూర్ వారి ఆధ్వర్యంలో అక్కడ చదువుతున్న విద్యార్థులు శ్రమదానం నిర్వహించి ఆలయం మొత్తం శుద్ధి చేశారు. విద్యార్థులతో పాటు శ్రీ రామ భక్తులు, గ్రామస్తులు కూడా శ్రమదానంలో పాల్గొని చెత్తచెదారం తొలగించి ఆలయం మొత్తం నీటితో శుద్ధి చేశారు. విద్యా భారతి విద్యా సంస్థల డైరక్టర్ శరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

- ఆలయాలు ముస్తాబు

రెబ్బెన, జనవరి 21: అయోధ్యలో సోమవారం బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతున్నందున్న మండలంలోని ఆలయాలకు కొత్త శోభ సంతరించుకుంది. మండలంలోని పలు ఆలయాలను ముస్తాబు చేశారు.ఆలయాలను శుద్ధి చేసి తోరణాలు కట్టి పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేయడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆలయాల్లోనే అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

- అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠకు ప్రత్యేక ఏర్పాట్లు

పెంచికల్ పేట్, జనవరి 21 : మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్యలో సోమవారం బాల రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడానికి ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. ముందుగా ఆల యశుద్ధి, ఆలయంలో మామిడి తోరణాలు, బంతిపూల దండలు, అరటి, కొబ్బరి కొమ్మల తో ప్రత్యేక అలంకరణలు చేయడంతో గ్రామాల్లో కొత్త శోభ సంతరించుకుంది. ప్రతి ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ లు నిర్వహించాలని ఆలయ కమిటీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గోలేటి కోదండ రామాలయంలో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

కోలిండియా హాకీ చాంపియన్ షిప్ సింగరేణి

శ్రీరాంపూర్, జనవరి 21: బొగ్గు పరిశ్రమల కోలిండియా స్థాయి హాకీ పోటీల్లో చాంపియన్ షిప్ సాధించి కోలిండియా విజేతగా సింగరేణి జట్టు నిలిచింది. నాలుగు రోజులుగా సింగరేణి అతిథ్యంలో భూపాలపల్లిలో కోలిండియా ఇంటర్ హాకీ చాపియన్ షిప్ టోర్నమెంట్ 2023-24 పోటీల్లో సింగరేణి జట్టు హోరా హోరీగా తలపడి చాంపియన్ షిప్‌తో గోల్డ్‌మెడల్ సాధించింది. సింగరేణి జట్టు కోలిండియా హాకీ పోటిల్లో 2వ సారి 6 సంవత్సరాల తర్వాత తిరిగి చాంపియన్ షిప్ సాధించడంపై సింగరేణి కార్మికులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2017 -18లో మణుగూరులో కోలిండియా హాకీ పోటీల్లో చాంపియన్ సాధించిన సిగరేణి క్రీడాకారులు తిరిగి భూపాలపల్లిలో జరిగిన కోలిండయా హాకీ పోటీల్లో విజయకేతనం ఎగురవేశారు. భూపాలపల్లిలో జరిగిన హాకీ పోటీల్లో 8 రాష్ట్రాల బొగ్గు పరిశ్రమల కార్మిక క్రీడాకారులు పాల్గొన్నారు. హోరా హోరీ పోటీల్లో సెమీ ఫైనల్‌కు చేరిన సింగరేణి జట్టు సెమీ ఫైనల్‌లో సీసీఎల్ జట్టుతో పోరాడి సింగరేణి జట్టు 3 గోల్స్ చేసి విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. ఫైనల్‌కు చేరిన సింగరేణి క్రీడాకారులు ఎన్‌సీఎల్‌తో పోరాడి 1-0 గోల్స్‌తో చాంపియన్ షిప్ సాధించారు. హకీ పోటీల్లో చాంపియన్ షిప్ సాధించడంపై శ్రీరాంపూర్ జీఎం సంజీవ రెడ్డి హర్షం వ్యక్తం చేసి క్రీడాకారులను అభినందించారు. విజయం సాధించి సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకువచ్చారని అభినందించారు. సింగరేణి టీంలో 6 మంది క్రీడాకారులు శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన వారు కావడంపై సంతోషం వ్యక్తం చేశారు.

జంగుబాయి మహాపూజ పోస్టర్ల ఆవిష్కరణ

కెరమెరి: జంగుబాయి మహాపూజ పోస్టర్లను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కెరమెరి, జనవరి 21: ఆదివాసుల ఆరాధ్య దైవం జంగుబాయి పుణ్యక్షేత్రానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఈనెల 23న హాజరు కానున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 25న దేవస్థానంలో నిర్వహించే జంగుబాయి మహాపూజ పోస్టర్లను ఆదివారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, వెడమ బొజ్జుతో పాటు జిల్లా అధికారులు హాజరవుతున్నారని ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొడప జాకు, దౌలత్‌రావ్, రాయిసిడం జంగు తదితరులు ఉన్నారు.

క్రీడలతోనే యువతకు గుర్తింపు

పెంచికల్‌పేట్, జనవరి 21 : గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు క్రీడలతోనే గుర్తింపు లభిస్తుందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. ఆదివారం మండలంలోని కమ్మర్‌గాం, జిల్లేడ, మోర్లిగూడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ అటవీ ప్రాంత మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు . యువత క్రీడల్లో రాణించాలన్నారు. ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేయించి ఇక్క డి ప్రజలకు వైద్యం అందించే ఏర్పాటు చేస్తానని తెలిపారు. ముందుగా స్వర్గీయ పాల్వా యి పురుషోత్తం రావు మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరీ బాయి నాయకులు మధుకర్, మహేశ్, భాస్కర్, రాకేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


యువకులకు మెమొంటో అందజేస్తున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

పంటల రక్షణకు రైతుల పాట్లు

- అడవి పందుల ధ్వంసంతో నష్టం
- చేలల్లోనే పగలు,రాత్రి రైతుల గస్తీ

వాంకిడి, జనవరి 21 : రైతులు శ్రమించి సాగు చేస్తున్న పంటలను అడవి పందుల నుంచి కాపాడేందుకు రైతన్నలు నానాయాతన పడుతున్నారు. పగలు,రాత్రి అవి పంటలపై దాడులు చేస్తూ ధ్వంసం చేస్తున్నాయి. దీంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు మండలంలోని లక్ష్మీపూర్,సర్కేపల్లి, రాజులగూడ, చౌపన్‌గూడ, నగర్‌గూట్ట, నార్లపూర్, సోనాపూర్, చిచ్చుపల్లి, పేవ్‌టగా గ్రామాల్లో యాసంగి సీజన్‌లో జొన్న, కందులు, శనగ, నువ్వులు సాగు చేశారు. ప్రస్తుతం పంట కాతదశలో ఉండడంతో పందులు ధ్వంసం చేస్తూ రైతులకు నష్టాలను మిగుల్చుతున్నాయి.


వాంకిడి: రాజీవ్ నగర్ గ్రామంలో సాగు చేసిన జొన్నపంట

- పంటల రక్షణకు రైతు గస్తీ

పంటలను రక్షించుకోవడానికి చుట్టూ చీరలు కట్టడం, మంచెలు వేసుకుని నిరంతరం గస్తీ కాస్తున్నారు. పగలు,రాత్రి తేడా లేకుండా చేలలోనే కాలం గడుపుతున్నారు. విడుతల వారీగా గస్తీ కాస్తున్నామని వారు వాపోతున్నారు. పంటల రక్షణకు సోలార్‌తో ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవడానికి అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాత్రి పగలు గస్తీ కాస్తున్నా

మూడెకరాల్లో పత్తి, జొన్న, కంది, పంటలు సాగు చేశా. పంట చేతికందే సమయంలో అడవి పందులు దాడులు చేస్తున్నాయి. పంటల రక్షణకు రాత్రి సమయంలో గస్తీ కాస్తున్నా. అటవీశాఖ అధికారులు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలి.

- ఆత్రం భీంరావ్, రాజీవ్‌నగర్

ముగిసిన వాలీబాల్ పోటీలు

దహెగాం: విజేతలకు బహుమతులు అందజేస్తున్న సింగిల్ విండో చైర్మన్, వైస్‌చైర్మన్‌లు

దహెగాం, జనవరి21 : మండలంలోని చంద్రపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పీకలగుండం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ప్రజాబంధు పీపీరావు స్మారక వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. ప్రథమస్థానంలో నిలిచిన మల్లంపేట జట్టుకు రూ.15వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన పీకలగుండం జట్టుకు రూ.10 వేల నగదుతో పాటు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోండ్ర తిరుపతిగౌడ్, వైస్‌చైర్మన్ రాపర్తి ధనుంజయ్, స్థానిక సర్పంచ్ లగ్గాం దామోదర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

పద్మశాలీ సంఘం అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు
- ఆదర్శనగర్‌లో సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, జనవరి21: పద్మశాలీ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆదర్శనగర్‌లో కొత్తగా నిర్మిస్తున్న పద్మశాలీ సంఘం భవన నిర్మాణ పనులకు ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పద్మశాలీ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని, సంఘం ఆధ్వర్యంలో నియమించిన వసతి గృహాలకు కూడా ప్రభుత్వ నిధులు మంజూరు చేయిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు డా.కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకుడు గోలెం వెంకటేశ్, బీజేపీ మహిళా జిల్లా అధ్యక్షురాలు వలుపదాసు శ్రీదేవి, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, పద్మశాలీ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు కుడిక్యాల రాజమౌళి, బీజేపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు చిప్ప మౌనిక, పద్మశాలీ సంఘం భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు గడదాసు మల్లయ్య, పట్టణవాసులు, పద్మశాలీ సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవేగాంలో ఓటు నమోదును పరిశీలిస్తున్న ఆర్ఐ ప్రేమ్‌కుమార్, సర్పంచ్ వడ్డె మాధవి

రెబ్బెన, జనవరి 21: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని రెబ్బెన ఆర్ఐ ప్రేమ్‌కుమార్, నవేగాం గ్రామ సర్పంచ్ వడ్డె మాధవి పేర్కొన్నారు. మండలంలోని కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నవేగాంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడారు. ఆర్ఐ మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బూత్ లెవల్ అధికారులు ఓటు నమోదు, ఓటు మార్పిడి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు.

రెబ్బెన: ఇందిరానగర్ శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ప్రత్యేక పూజలు, అన్నదానం

రెబ్బెన, జనవరి 21: మండలంలోని ఇందిరానగర్ గ్రామ పంచాయతీలో కొలువైన శ్రీ కనకదుర్గాదేవి స్వయం భూ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకుడు దేవ ర వినోద్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అం దించి అన్నదానం ఏర్పాటు చేయగా భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మోడెం తిరుపతి గౌడ్ పలువురు ఉన్నారు.


రూ.11వేలను అందజేస్తున్న పర్ధాన్ ఉద్యోగుల సంఘం నాయకులు

ఆర్థికసాయం

సిర్పూర్ (యు), జనవరి 21 : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఆటో డ్రైవర్ పుర్క అరుణ్ కుటుంబానికి పర్ధాన్ ఉద్యోగుల సంఘం అండగా నిలిచింది. ఆదివారం సంఘం తరపున రూ.11వేల నగదును అరుణ్ కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమం లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెస్రం మనోహర్, ఆదిలాబాద్ ప్రధాన కార్యదర్శి నగేశ్, నాయకులు జంగు, శేషు, కేశవ్ తదితరులు ఉన్నారు.